RNI No. APTEL/2008/23088


# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



పాఠకులకు, ప్రకటన కర్తలకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు,
- తెలంగాణ పత్రిక యాజమాన్యం

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :330 శుక్రవారం , మార్చి 27, 2026, పేజీలు -20 వెల :5/-

## తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి
## సరుకు రావాణాకు ఇరాన్ అనుమతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ - మిగతా2లో



## నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్
### పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారం పై చర్చించనున్నట్లు సంబంధిత - మిగతా2లో



## మార్కాపురం వద్ద ఘోర
# బస్సు ప్రమాదం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, - మిగతా2లో

## గత ప్రభుత్వం బకాయిలు
# కడుతున్నాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం - మిగతా2లో



## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు
### విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన శ్రీధర్ బాబు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దావోస్ పెట్టుబడులు, ఎంవోయూల పై శాసనసభలో విపక్ష సభ్యులు చేసిన విమర్శలను మంత్రి శ్రీధర్‌బాబు తిప్పికొట్టారు. దావోస్ పర్యటనల్లో తెలంగాణకు రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు - మిగతా2లో



## నేడు శ్రీరామనవమి వేడుక



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, - మిగతా2లో

## ఆరోగ్యశ్రీ పై అబద్దాలు చెప్పే ప్రయత్నం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల పై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా - మిగతా2లో



## వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల భోజనం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. అతడికి అందించిన భోజనంలో పురుగులు కనిపించాయి. దీంతో రైల్వే శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధించింది. పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించిన రితేష్ కుమార్ అనే - మిగతా2లో

## మధ్యాహ్న భోజనంలో చేపలు: మంత్రి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో చేపలు అందించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్నామని ఆయన తెలిపారు.

## జిఎస్‌టి సవరణ బిల్లుకు సభ ఆమోదం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ శాసనసభలో వస్తు సేవల పన్ను జిఎస్‌టి చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరిగిన అనంతరం, సభ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. ప్రధానంగా పన్నుల విభాగంలోని ఉన్నతాధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మార్పులను తీసుకువచ్చింది. - మిగతా2లో





## రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా - మిగతా2లో

## తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

-మొదటిపేజీ తరువాయి

ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు. దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు.'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింప జేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తు న్నారు, అభద్రత తో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు.

## నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

-మొదటిపేజీ తరువాయి

వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని- సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తు న్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయు క్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకు పడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి.

## దావోస్ పర్యటనలో రూ.2.19 లక్షల కోట్లు పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడిదారులతో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకుందని వెల్లడించారు. ఈ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనల్లో 44 ఎంవోయూలు ప్రభుత్వం కుదుర్చుకుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అన్నారు. అసెంబ్లీలో దావోస్ పెట్టుబడులపై శ్రీధర్ బాబు మాట్లాడారు. పెట్టుబడులతో 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వస్తాయని, 2024 దావోస్ లో 18 ఎంవొయూలు.. రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలియజేశారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూముల కేటాయింపు జరిగిందని, భూముల కేటాయింపుతో ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం కేటాయించామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూముల గుర్తింపు చర్యలు చేశామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో 11 కంపెనీలు కార్యకలాపాలు జరిగాయని అన్నారు. నిజామాబాద్ లో 681 సీట్ల సామర్థ్యంతో ఐటి టవర్ నిర్మించామని, నిజామాబాద్ ఐటీ టవర్ లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగాలు పనిచేస్తున్నారని అన్నారు. పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని, పరిశ్రమల ఏర్పాటు వల్ల రాష్ట్రానికి బహుళ ప్రయోజనాలు, ఉపాధి లభిస్తుందని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## ఆరోగ్యశ్రీ పై అబద్దాలు చెప్పే ప్రయత్నం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రుల న్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

## వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల భోజనం

-మొదటిపేజీ తరువాయి

రితేష్ కుమార్ అనే ప్రయాణికుడికి ఈ అనుభవం ఎదురైంది. రితేష్ కుమార్ మార్చి 15వ తేదీన పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిం చారు. ఆ సమయంలో రితేష్ కు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు కనిపించాయి. దీంతో షాకైన రితేష్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. రైల్వే సిబ్బంది కూడా ఆ భోజనాన్ని పరిశీలించారు. ఈ మొత్తం తతంగాన్ని రితేష్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. వీడియోపై రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షలు జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది. అలాగే ఆ రైల్లో కేటరింగ్ చేసిన ఫుడ్ సర్వీస్ ప్రొవైడర్‌కు రూ.50 లక్షల జరిమానా విధించడంతో పాటు అతడి కాంట్రాక్టును కూడా రద్దు చేసింది. రైల్వే ప్రయాణికుల భద్రతకే తమ మొదటి ప్రాధాన్యం అని తేల్చి చెప్పింది.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

-మొదటిపేజీ తరువాయి

పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్ధన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

# నేడు శ్రీరామనవమి వేడుక

-మొదటిపేజీ తరువాయి

శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# జిఎస్‌టి సవరణ బిల్లుకు సభ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ శాసనసభలో వస్తు సేవల పన్ను జిఎస్‌టి చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరిగిన అనంతరం, సభ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. ప్రధానంగా పన్నుల విభాగంలోని ఉన్నతాధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మార్పులను తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న 'సేల్స్ టాక్స్ కమిషనర్' పోస్టు పేరును ఇకపై 'చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్'గా మార్చారు. అలాగే.. అదనపు కమిషనర్ (గ్రేడ్-1) హోదాను 'స్టేట్ టాక్స్ కమిషనర్'గా మారుస్తూ చట్ట సవరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలలోని ఉన్నతాధికారుల హోదాలతో తెలంగాణ అధికారుల హోదాలను సమన్వయం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ మార్పుల వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక భారం గానీ, నష్టం గానీ ఉండదని స్పష్టం చేశారు. కేవలం పరిపాలనాపరమైన సౌలభ్యం, మెరుగైన కమ్యూనికేషన్ , సమన్వయం కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారుల హోదాల్లో మార్పులు చేయడం ద్వారా జీఎస్టీ అమలులో ఎదురయ్యే టెక్నాలజీ పరమైన ఇబ్బందులను అధిగమించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి వివరణతో సంతృప్తి చెందిన సభ, చివరగా బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాల మేరకు పీఎన్జీ, సీఎన్జీని విస్తరించాల్సి ఉందని చెప్పారు. 24 గంటల్లో ప్లాంట్లకు అనుమతి ఇవ్వడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.

# రూ.5 లక్షల్లోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం

-కేవలం మూడు నెలల్లోనే పనులన్నీ పూర్తి
-400 చదరపు ఫీట్లలో జిల్లాలోని ఆయా మండలాల్లో 11 మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించిన గృహ నిర్మాణ శాఖ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26, తెలంగాణ పత్రిక

ఇల్లు లేని వారి సొంత ఇంటి కల నిజం చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మోడల్ హౌస్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించింది. 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలతో ఇల్లు పూర్తవుతుందని స్పష్టం చేసింది గృహ నిర్మాణ శాఖ. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతోనే నూతన సాంకేతికత, అద్భుతమైన డిజైన్ లో స్లాబ్ తో ఇందిరమ్మ ఇల్లు పక్కాగా నిర్మించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన వారి సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. నిర్దేశించిన 400 నుంచి 600 చదరపు ఫీట్ల వరకు నిర్మించుకోవచ్చని, వారికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడతల్లో నిర్మాణానికి అనుగుణంగా నేరుగా లబ్ధిదారు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేలా ఏర్పాట్లు చేసింది. పేదలకు 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలు ఇల్లు నిర్మించుకునేలా స్పష్టమైన కార్యాచరణ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో గృహ నిర్మాణ శాఖ మోడల్ నిర్మాణాలను జిల్లాలో చేపట్టింది.

-జిల్లాలో 11 నిర్మాణాలు పూర్తి

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 11 మోడల్ ఇందిరమ్మ మోడల్ ఇండ్లను 400 చదరపు ఫీట్లలో ఒక ప్రణాళిక ప్రకారం కేవలం మూడు నెలల కాలంలోనే రూ. ఐదు లక్షలతో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు.

-ఇబ్బందులు దూరం చేసేందుకు కమిటీల సేవలు

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మోడల్ హౌస్ లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. ప్రతి మోడల్ హౌస్ లో ఒక హాల్, బెడ్ రూమ్ దానికి అటాచ్డ్ బాత్రూం, అలాగే కిచెన్ సదుపాయాలతో ఇంటిని పూర్తి చేశారు. గోడల నిర్మాణానికి సిమెంటు ఇటుకలు వినియోగించారు. కిటికీలు, దర్వాజలు చెదలు పట్టకుండా చాలా కాలం మన్నికగా ఉండేలా సిమెంటు ఫ్రేములు వినియోగించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారు. ఇంటి నిర్మాణ సామగ్రి, ఇతర ఇబ్బందులను దూరం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

-ఎండాకాలం చల్లగా.. చలికాలం వెచ్చగా

ఇందిరమ్మ మోడల్ హౌస్ లు ఎండాకాలంలో చల్లగాను.. చలికాలంలో వెచ్చగా ఉండేలా సాంకేతికతను ఉపయోగించారు. స్లాబు నిర్మాణంలో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని వినియోగించారు. ఇందులో సాధారణ ఇళ్లతో పోలిస్తే స్లాబ్ నిర్మాణంలో 40 శాతం ఖర్చు ఆదా అవుతుంది. కాంక్రీట్, ఐరన్ తక్కువగా ఉపయోగిస్తారు. స్లాబ్



చూడడానికి కూడా ఎంతో అందంగా కనిపిస్తుంది.

-దీర్ఘకాలం పాటు మన్నికగా ఉండేలా

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలలోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. నాణ్యతలో కూడా ఇలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పూర్తి చేశారు. దీర్ఘకాలం పాటు నిలిచి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయం లోనే ఇంటి నిర్మాణాన్ని చేశారు.

-ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా

జిల్లాలోని అర్హులైన వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ఐదు లక్షల తోనే పూర్తిచేసేలా ప్రతి మండల కేంద్రం అలాగే మున్సిపాలిటీలో హౌసింగ్ అధికారులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారు. అర్హులైన వారందరూ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకునే అవకాశం ఉంది

## లికల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన గౌడ సంఘం నాయకులులి

తెలంగాణ పత్రిక సూర్యాపేట మార్చి 26

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నిరంతర ప్రజా సేవకుడు కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన మహానేత ప్రజల బాధలను తన బాధలుగా భావించి సమాజంలో న్యాయం సమానత్వం కోసం పోరాడిన మహా నేత బొమ్మగాని ధర్మ బిక్షం అని తెలిపారు. భవిష్యత్ తరాలు ధర్మభిక్షం గారి ఆశయాలను సాధించే విధంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక గీతా పనివారాలభవన్లో ధర్మ బిక్షం గారి 15వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట గీత కార్మిక సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎలుగూరి గోవింద్,ప్రధాన కార్యదర్శి గుణగంటి కృష్ణ మరియు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బైరు వెంకన్న, కెక్కిరేణి నాగయ్య, దేశ గాని వెంకటరమణ, పల్సా వెంకన్న టైసన్ శ్రీను, గుండగాని శ్రీనివాస్ మరియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

-మందుల నిల్వలు మరియు ల్యాబ్ పరిశీలన

భిక్కనూరు మార్చి 26 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ రామిరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా, ఎండాకాలంలో ప్రజలకు అవసరమయ్యే అత్యవసర మందులు,ఓ,ఆర్,ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర మందుల నిల్వలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ల్యాబ్‌ను సందర్శించి,ప్రస్తుతం అందుబాటులో ఉన్న రక్తపరీక్షలు మరియు ఇతర వైద్య పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వార్డులు మరియు పరిసరాలను పరిశీలించిన డాక్టర్ రామిరెడ్డి, ఆసుపత్రి లోపల నిర్వహిస్తున్న పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఆసుపత్రి బయట ఆవరణలో కూడా పిచ్చి మొక్కలు లేకుండా చుట్టుపక్కల ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 31వ తేదీన భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'స్పెషలిస్ట్ క్యాంప్' నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని. తాగునీరు మరియు నీడ వంటి కనీస



వసతులు కల్పించాలని. వైద్యసేవలు సజావుగా అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దివ్య,సిబ్బంది సతీష్, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయాలి

-ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 26 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్లో సంవత్సరాల తరబడి. పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలి అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం నాడు హాస్టల్లో పనిచేసే కార్మికులు శంషాబాద్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని అసెంబ్లీలో తమ సమస్యలు చర్చించడం కోసం కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం అందజేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా పర్వతాలు వారితో మాట్లాడుతూ కచ్చితంగా మీ సమస్యలను



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేస్తానని ఏఐటియుసి ఆధ్వర్యంలో



కూడా జిల్లా వ్యాప్తంగా సమస్యలను గుర్తించి ప్రభుత్వం దురస్తులు తీసుకెళ్లే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా కల్లు గీత కార్మికుల కుటుంబాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ భిక్షం వర్ధంతి



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 26

కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ళ సంఘ ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మ బిక్షం 15వ. వర్ధంతిని కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘ భవనంలో కల్లుగీత కార్మికులు గౌడ కులస్తులందరు కలసి ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాన్ని సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివారి సంఘం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ. కళ్ళు గీత కార్మికుల కుటుంబాల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు కామ్రేడ్ ధర్మ బిక్షం అని అన్నారు. కల్లు సొసైటీలు ఏర్పాటుకు గీత కార్మికులకు టి.ఎఫ్. టి. లైసెన్సులు వృద్ధులకు వృద్ధా పెన్షన్ వన పెంపకానికి భూముల కోసం పోరాడిన మహానీయుడు అని అన్నారు.గీత వృత్తిదారుల కోసం తెలంగాణ రాష్ట్ర గీతా పని వాళ్ళ సంఘం స్థాపించిన నాయకుడు తుది శ్వాస ఉన్నంతవరకు గీత కార్మికుల కుటుంబాల కోసమే పోరాడిన మహా నాయకుడు కామ్రేడ్ ధర్మ బిక్షం ఆయన ఆశయ సాధనకై కల్లుగీత కార్మికులందరూ కృషి చేయాలని, వారు చూపిన పోరాట బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి.శంకర్ గౌడ్ గీత పనివార్ల సంఘం మండల నాయకులు బి. వెంకట్ గౌడ్ శ్రీధర్ గౌడ్ రాజా గౌడ్ నరేష్ గౌడ్ గీతా కార్మికులు ఏ. శ్రీనివాస్ గౌడ్ సాయి కృష్ణ గౌడ్ టి. శ్రీనివాస్ గౌడ్ ఎం. మొలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నీలోజిపల్లి హనుమాన్ ఆలయంలో 'హనుమాన్ చాలీసా' బోర్డు ఏర్పాటు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలోని స్థానిక హనుమాన్ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం 'హనుమాన్ చాలీసా' బోర్డును ఏర్పాటు చేశారు. గ్రామ నివాసి ఆవుల లక్ష్మణ్ రెడ్డి దాతృత్వంతో ఈ బోర్డును చేయించి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో దాత ఆవుల లక్ష్మణ్ రెడ్డితో పాటు గ్రామ ప్రముఖులు పెంతల బాల్ రెడ్డి, గూడ కిషన్, ఉమా రెడ్డి, అనిల్, మహేందర్, ఆరే అనుముల నాగరాజు, ఎర్ర నాగరాజు మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు ఈ చాలీసా బోర్డు ద్వారా స్వామివారిని స్తుతించుకునే అవకాశం కల్పించినందుకు గ్రామస్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం నిషేధం

-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 26 మార్చి



పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు లేదా వాటర్ బాటిళ్లలో పోయడాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఇంధనాన్ని డబ్బాలలో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్‌ను ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో డబ్బాలలో నిల్వ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశముందని తెలిపారు. అదేవిధంగా, ఈ మేరకు పెట్రోల్ బంక్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తూ, తమ బంక్ ప్రాంగణంలో "డబ్బాలలో పెట్రోల్, డీజిల్ పోయడం నిషేధం" అనే బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఇక, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రెండు పెట్రోల్ బంకులను నెలరోజుల్లో ప్రారంభించి, ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందిస్తామని ఎస్పీ తెలిపారు.

# నీలోజిపల్లిలో ఆధ్యాత్మిక వైభవం: నేడే శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుక్కళ్యాణ మహోత్సవం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుక్కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి పురస్కరించుకుని, శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మిథున అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో స్వామివారి దివ్య కళ్యాణం జరగనుంది. వేదమూర్తులు, భాగవతోత్తముల మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగే ఈ కళ్యాణ వేడుకకు భక్తులు భారీగా తరలిరావాలని గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ప్రత్యేక ఆహ్వానం పలికారు. స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి, అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించి దైవ కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పాలకవర్గ సభ్యులు అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు.

# మార్చి 29న ఏకలవ్య పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

-సమయానికి హాజరుకావాలి: ప్రిన్సిపల్ ఏ. విజయ



కొత్తగూడెం ఆర్ సి , మార్చి 26: తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామవరం ప్రాంతంలో ఉన్న ఏకలవ్య ఆదర్శ పాఠశాల (ఈఎంఆర్ఎస్)లో ఆరవ తరగతి ప్రవేశాల కోసం మార్చి 29న ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఏ. విజయ తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుంది. ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ అడ్మిట్ కార్డులను ఈఎంఆర్ఎస్ అధికారిక వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష సమయానికి కనీసం గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకుని హాల్లోకి ప్రవేశించాలని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సమయపాలన పాటించి ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడ్మిట్ కార్డులో ఉన్న చిరునామాను తప్పనిసరిగా సరిచూసుకుని, ఒరిజినల్ అడ్మిట్ కార్డు తో పాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు. పాల్వంచ పేరుతో ఉన్నప్పటికీ ఈ పాఠశాల పాల్వంచ పట్టణంలో కాకుండా రామవరం గ్రామంలోని పంజాబ్ గడ్డ ప్రాంతంలో, కృషి విజ్ఞాన్ కేంద్రం పక్కన ఏర్పాటు చేయబడినదని ప్రిన్సిపల్ స్పష్టం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలని పాఠశాల యాజమాన్యం పత్రికా ప్రకటనలో పేర్కొంది

# ప్రభుత్వ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయాలి

-ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 26 తెలంగాణ పత్రిక



రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్లో సంవత్సరాల తరబడి. పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలి అని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

గురువారం నాడు హాస్టల్లో పనిచేసే కార్మికులు శంషాబాద్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని అసెంబ్లీలో తమ సమస్యలు చర్చించడం కోసం కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వినతి పత్రం అందజేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా పర్వతాలు వారితో మాట్లాడుతూ కచ్చితంగా మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేస్తానని ఏఐటియుసి ఆధ్వర్యంలో కూడా జిల్లా వ్యాప్తంగా సమస్యలను గుర్తించి ప్రభుత్వం దురస్తులు తీసుకెళ్లే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# ప్రాథమిక,ఏరియా ఆసుపత్రుల్లో చెయ్యని ప్రసవం

-రక్త హీనత గర్భిణికి అంబులెన్స్ లో సుఖ,సురక్షిత ప్రసవం చేసిన అంబులెన్స్ సిబ్బంది.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మార్చి 26



నవమాసాలు మోసి ప్రసవ సమయం దగ్గర పడి పురిటి నొప్పులతో తల్లాడుతున్న రక్త హీనత గర్భిణీ స్త్రీ కి రెండు ప్రభుత్వ ప్రాథమిక,సామాజిక ఆసుపత్రుల్లో చెయ్యని సుఖ ప్రసవాన్ని అంబులెన్స్ లో చేసిన టెక్నీషియన్ శివలింగంప్రసాద్ వివరాల్లోకి వెలితే ములుగు జిల్లా,వాజేడు మండలం దూలాపురం గ్రామానికి చెందిన మారుమూల గిరిజన ప్రాంతం ఓ నిరుపేద కుటుంబానికి చెందిన మోడెమ్ సమ్మక్క గర్భిణీ 30 సంవత్సరాలు కి 5వ కానుపు తొమ్మిది నెలల పురిటినొప్పులు రావడం తో స్తానిక ఆశా వర్కర్ సహాయం తో దగ్గరలోని అంబులెన్స్ కి సమాచారం అందించగా ప్రాథమిక వైద్యశాల వాజేడు ఆసుపత్రిలో చేర్పించగా మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి రిఫర్ చేశారు.అక్కడ వైద్యులు గర్భిణీ స్త్రీ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించగా రక్త హీనత కేవలం 6 శాతం రక్తం ఉండి,ఉమ్మనీరు తగ్గిపోవడాన్ని పరీక్షించి ములుగు జిల్లా ఆసుపత్రి కి రిఫర్ చెయ్యగా ఏటూరునాగారం అంబులెన్స్ సిబ్బంది గర్భిణీ స్త్రీని తరలిస్తున్న క్రమంలో గోవిందరావుపేట సమీపాన పురిటినొప్పులు అధికం అవడాన్ని గమనించిన టెక్నీషియన్ శివలింగంప్రసాద్ రక్తం,ఉమ్మనీరు తక్కువగా ఉన్న గర్భిణీ కి సుఖ ప్రసవం చెయ్యండి ఆరోగ్యవంతమైన మగ బిడ్డకు జన్మనిచ్చింది.ఈ ఆర్ సి పి డాక్టర్ మౌనిక సూచన సలహాలతో రక్త హీనత,తో బాధ పడుతున్న గర్భిణీ కి సుఖ ప్రసవం చేసి కావలసిన మందులు,గ్లూకోసులు అందించి జిల్లా ఆసుపత్రి కి తీసుకెళ్లి విషయాన్ని వైద్యులకు వివరించి చేర్పించారు. రక్త హీనతతో బాధ పడుతూ,ఉమ్మనీరు తక్కువగా ఉన్న గర్భిణికి సుఖ ప్రసవం చేసినందుకు అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘటనలో అంబులెన్స్ సిబ్బంది ఈ ఏం టి శివలింగంప్రసాద్,పైలట్ యాకుబ్ పాషా,ఆశా వర్కర్ శ్రీదేవి ఉన్నారు.

# శ్రీరామ నవమి రోజు ఏమి ఆచరించాలి

-కవి,లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి, మార్చి 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



శ్రీరామ నవమి రోజు పురాణాలు, ఆగమ శాస్త్రాల ప్రకారం భక్తులు కొన్ని ప్రత్యేకమైన పనులు చేస్తే చాలా శుభఫలితాలు వస్తాయని చెబుతాయి. ఆ రోజు సాధారణంగాఇలాచేయాలి. ఉదయం స్నానం చేసి సంకల్పం: చైత్ర శుద్ధ నవమి రోజు ఉద యం స్నానం చేసి,శ్రీ సీతారా మ చంద్రమూర్తుల అనుగ్ర హం కోసం" అని సంక ల్పం చెప్పు కోవాలి.గృహంలో శ్రీరామ పూజ,ఇంట్లో శ్రీరామ, సీత, లక్ష్మణ, హనుమాన్ ఫోటో లేదా విగ్రహానికి పసు పు, కుంకుమ, పూలతో అలం కరించి దీపం వెలిగించి పూజ చేయాలి.రామాయణ పారా యణంఆ రోజు ముఖ్యంగా బాలకాండలో శ్రీరామ జననం భాగం చదవడం చాలా పుణ్యం.లేదా "శ్రీరామ రక్షా స్తోత్రం", రామ నామ జపం" చేయవచ్చు.ఉపవాసం లేదా సాత్విక ఆహారం:చాలామంది ఆ రోజు ఉపవాసం ఉంటారు.లేదా పండ్లు, పాలు వంటి సాత్వికఆహారంమాత్రమేతీసుకుంటారు.సీతారాముల కల్యా ణంమధ్యాహ్న సమయంలో దేవాలయాల్లో లేదా ఇంట్లో సీ తారాముల కల్యాణం చేయ డంచాలాశుభం.నైవేద్యం ఈరోజు ప్రత్యేకంగా పానకంవడ పప్పుచలిమిడిపాయసంనైవే ద్యం పెట్టడం సంప్రదాయం. సాయంత్రం భజనలు చెయ్యాలి "శ్రీరామజయ రామజయ జయరామ"భజనచేయడం,రామనామస్మరణ చేయడం మంచిది.పురాణఫలితంపురాణాల ప్రకారం శ్రీరామ నవమి రోజు ఇలా పూజ చేస్తేఇంట్లో శాంతి పెరు గుతుంది.దోషాలు తగ్గుతా యి.శ్రీరామ కటాక్షం లభి స్తుంది.

# చెక్కపల్లి పాఠశాలలో విద్యార్థులచే విత్తన బంతుల తయారీ

వేములవాడ, మార్చి, 26, తెలంగాణ పత్రికలి






మార్చి 21 అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెక్కపల్లి లో విద్యార్థులచే విత్తన బంతులను తయారు చేయించడంతో పాటు డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అడవులను సంరక్షించడంలో భాగంగా ఈ విత్తన బంతులు (సీడ్ బాల్స్) ఎంతగానో ఉపయోగపడతాయి,అంతేకాకుండా విద్యార్థులకు విత్తన బంతులు తయారు చేయడం పై అవగాహనతో పాటు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చని చెట్లను విస్తరించడంలో ఇట్టి విత్తన బంతుల యొక్క ప్రాధాన్యత విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు 1000కి పైగా విత్తన బంతులను తయారు చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని. కిషన్ సీడ్ బాల్స్ అడవులను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలియజేస్తూ. ఇట్టి విత్తనబంతులను తయారుచేసిన విద్యార్థిని, విద్యార్థులను మరియు నేషనల్ గ్రీన్ కోర్ గైడ్ టీచర్ దూస.సంతోష్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం బోర్డు పై పట్టింపు లేని తహసిల్దార్ కార్యాలయం

-మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 26






సమాచార హక్కు చట్టంపై పట్టింపు ఏది సమాచారాన్ని అందించే ప్రయత్నం లో అధికారుల నిర్లక్ష్యం! గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో పౌరులకు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవడానికి సంప్రదించాల్సిన సమాచార అధికారుల సహాయ సమాచార అధికారి అప్పిలేట్ అధికారి పేర్లు హోదా ఫోన్ నంబర్లను తెలిపే బోర్డు ఖాళీగా ఉంది అధికారుల నిర్లక్ష్యం వల్ల పౌరులకు శాపంగా మారింది. కార్యాలయ ఆవరణలో ఉన్న సమాచార బోర్డుపై అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు లేకపోవడంపై అంతర్యం ఏమిటి? ఈ సమస్య పైన పిట్ల రఘు మాట్లాడుతూ.. "సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి అప్పీలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నంబర్లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి గంభీరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న బోర్డుపై కేవలం హోదాలు మాత్రమే రాసి పేర్లు నంబర్లు ఉండాల్సిన చోట ఖాళీగా వదిలేశారు ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని విమర్శించారు తక్షణమే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని తెలిపారు

# కన్నెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ చైర్ల ఫ్యాడ్లు బహుకరణ

**-విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి చింతరెడ్డి సైదిరెడ్డి- సీత**

మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 26:(తెలంగాణ పత్రిక):-





మాడుగుల పల్లి మండలం కన్నెకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు గురువారం రోజు ధర్మపురం మాజీ సర్పంచ్ చింత రెడ్డి సైదిరెడ్డి- సీత స్టడీ చైర్స్ మరియు స్టడీ పాడ్స్ రూ.18000/- విలువైన 20చైర్లు, 20ప్యాడ్లను విద్యార్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది అని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఉపాధ్యాయులను ప్రశంసించారు. మునుముందు పాఠశాలకు మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కార్లో మాట్లాడుతూ విద్యార్థులకు కుర్చీలు బహుకరించిననందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులందరం రెట్టించిన ఉత్సహంతో కష్టపడి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతామని పేర్కొన్నారు. చైర్లను బహుకరించిన సైదిరెడ్డి-గీత కు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మారెపల్లి లక్ష్మీరెడ్డి, ఉపాధ్యాయులు ఎం.రవీందర్ రెడ్డి, జె.వెంకట్ రెడ్డి, కె.రమేష్, పీ.శ్యామ్ కుమార్, కె.సరస్వతి, జి.అలివేలు, ఏ.యుగేంధర్ రెడ్డి మరియు పృథ్వీరాజు పాల్గొన్నారు.

# ఎం,ఎస్,ఎన్ కంపెనీ కాలుష్యంపై 'నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్'ను ఆశ్రయించిన పెంజర్ల మహేందర్ రెడ్డి

భిక్కనూరు మార్చి 26 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి

భిక్కనూరు మండలంలోని ఎం.ఎస్.ఎన్ కంపెనీ వల్ల జరుగుతున్న పర్యావరణ విధ్వంసంపై అఖిల భారత ఓసీ సంఘం మరియు ఈడబ్ల్యూఎస్ జాతీయ అధ్యక్షుడు పెంజర్ల మహేందర్ రెడ్డి ఢిల్లీలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించారు. గత కొంతకాలంగా కంపెనీ నుండి వెలువడుతున్న విషవాయువులు,కలుషిత నీటి వల్ల స్థానిక గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన గళమెత్తారు. ?అంతరించిపోతున్న పచ్చదనం.. కలుషితమవుతున్న జలాలు ?ఒకప్పుడు ఈ ప్రాంతం చెరుకు, బెల్లం,మక్కజొన్న మరియు చిరుధాన్యాలతో శశ్యామలంగా విరాజిల్లిన భిక్కనూరు మండల ప్రాంతం,నేడు కంపెనీ కాలుష్యం వల్ల పూర్తిగా దెబ్బతిన్నదని అని మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ?కంపెనీ వదులుతున్న రసాయనాల వల్ల చెరువులు కలుషితమై చేపలు, మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ?ఈ పరిశ్రమ వలన వెలువడుతున్న విషవాయువుల వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు శ్వాసకోస మరియు ఇతర ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. పచ్చని సారవంతమైన భూములు నేడు పంటలు పండించలేని స్థితికి చేరుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ?యాజమాన్యం నిర్లక్ష్యంపై ధ్వజం ?ఎన్నిసార్లు ధర్నాలు చేసినా, ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్నా కంపెనీ యాజమాన్యం "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కనీసం బాధితుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడం కానీ, ఆసుపత్రులు ఏర్పాటు చేయడం వంటి సామాజిక బాధ్యతలను కూడా విస్మరించారని మండిపడ్డారు. ?ప్రజల కోసమే గ్రీన్ ట్రిబ్యునల్ కు?"నేను ఈ ప్రాంత బిడ్డగా, నాప్రాంత ప్రజలు,భూములు, జల జీవరాశులు నాశనమవుతుంటే చూస్తూ ఊరుకోలేను. అందుకే ఢిల్లీలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేయడం జరిగింది," అని మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మరియు కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టే వరకు పోరాటం కొనసాగిస్తానని ఆయన హెచ్చరించారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు డిమాండ్ దమ్మపేటలో సిఐటియు వినతి

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 26




మధ్యాహ్న భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పదివేల రూపాయల వేతనం పెంచాలని,మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎం ఈవో జగపతి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కమిటీ కన్వనర్ మురహరి రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్లో మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల వాగ్దానాల కు సంబంధించి ప్రస్తావనే లేదని అన్నారు. మార్కెట్లో ధరలకు తగ్గట్లుగా విద్యార్థుల మెనూచార్జీలు పెంచకపోవడం వలన వంట ఏజెన్సీ లపై మోయలేని భారం పడుతుందని అన్నారు. వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని విద్యార్థులకు మెనూ సార్జీలు పెంచాలని ప్రభుత్వమే గుడ్లు పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 28న ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, జయ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపాలిటీలో ముగిసిన తైబజార్, షాపుల బహిరంగ వేలం

**-రూ. 21, 11632 లకు తైబజార్ దక్కించుకున్న సామల శివాని**

వేములవాడ, మార్చి, 26, తెలంగాణ పత్రిక.



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం పట్టణంలోని తైబజార్ వసూళ్లు మరియు జాతర గ్రౌండ్ వద్ద గల మున్సిపల్ షాపునకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మరియు కమీషనర్ సంపత్ కుమార్ పర్యవేక్షణలో ఈ వేలం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిపారు. తొలుత తైబజార్ వేలం నిర్వహించగా మొత్తం 8 మంది పోటీదారులు పాల్గొన్నారు. ఇందులో సామల శివాని అత్యధికంగా 21,11,632 రూపాయలకు (ఇరవై ఒక్క లక్షల పదకొండు వేల ఆరు వందల ముప్పై రెండు) పాట పాడి తైబజార్ హక్కులను దక్కించుకున్నారు.అనంతరం జాతర గ్రౌండ్ వద్ద గల మున్సిపల్ షాపు (షట్టర్) వేలంలో 5 గురు పాల్గొనగా, ఆకారం వినయ్ 2,34,000 రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించేందుకు ఈ వేలం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, రెవెన్యూ అధికారి మాలతి, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాపారులకు ట్రాఫిక్ భద్రత అవగాహన సదస్సు

**-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అరైవ్- అలైవ్ 2026 ఫేస్ 3 కార్యక్రమం.**



గోదావరిఖని మార్చి 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి).

" అరైవ్- అలైవ్ 2026"ఫేస్ 3 రహదారి భద్రత మరియు నియమాలు నిర్వహణ కార్యక్రమం 3వ దశ, రాష్ట్రవ్యాప్తంగా 25-03-2026 నుండి 31-03-2026 వరకు నిర్వహించబడుతుంది అని రామగుండం కమిషనరేట్ పరిధిలో రహదారి భద్రతను పెంపొందించడానికి, కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు సి.హెచ్. శ్రీనివాస్ ట్రాఫిక్ ఏసీపి, రామగుండం ఆదేశానుసారం. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ నగర్ ఏరియాలో అవగాహన కార్యక్రమం చేపట్టారు ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ఓవర్ టేక్ చేసేటప్పుడు రైట్ సైడ్ నుంచి మాత్రమే ఓవర్టేక్ చేయవలెనని పార్కింగ్ ప్లేస్లో చేయాలని పార్కింగ్ వాహనదారులకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేయాలని లక్ష్మీ నగర్ లోని వర్తక వ్యాపారులకు ప్రజలకు సూచించడం జరిగింది. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉంచుకోవాలని. మద్యం తాగి వాహనం నడపరాదని ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో .జి. హరి శేఖర్ మరియు చీ. రామరాజు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడి పాఠశాలలో చిన్నారులకు అన్నప్రాస సర్పంచ్ పసుల మల్లేష్



ఆమనగల్లు మార్చ్ 25 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా జంగారెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ పాఠశాలలో అంగన్వాడి టీచర్ గిరిజ, సర్పంచ్ పసుల మల్లేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసుల మల్లేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇద్దరు చిన్నారులకు అన్న ప్రసా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఆరు నెలలు పూర్తిచేసుకుని ఏడు నెలలు నేను నేను సందర్భంగా వారికి ఈ కార్యక్రమం నిర్వహించారన్నారు . ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల చేయడం ఆనందదాయకమన్నారు. ఈ చిన్నారుల మధ్యన కార్యక్రమం నిర్వహించడం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు మహిళా మనులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో బార్ అసోసియేషన్ నూతన ఎన్నికలు

**-అధ్యక్షులుగా సిలివేరు కిరణ్ కుమార్ భారీ మెజారిటీతో ఎన్నికయ్యారు.**

**-జనరల్ సెక్రటరీగా అంబటి రాజ్ కుమార్ గెలుపొందారు.**

**-వైస్ ప్రెసిడెంట్గా కోడిదెల సాత్విక ఎన్నికయ్యారు.**

**-జాయింట్ సెక్రటరీగా మొహమ్మద్ రఫీ విజయం సాధించారు.**

**-ట్రెజరర్గా బొడ్డుపల్లి అజయ్ ఎన్నికయ్యారు.**





నర్సంపేట మార్చి 26 తెలంగాణ పత్రిక

నర్సంపేట బార్ అసోసియేషన్కు సంబంధించిన 2026--27 సంవత్సరానికి గాను గురువారం రోజు జరిగిన ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ బాడీని విజయవంతంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించారు.ఈ సందర్భంగా విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: నూతనంగా ఎన్నికైన ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారు బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ప్రభుత్వ సబ్సిడీని కొబ్బరి రైతులు వినియోగించువకోవాలి ఏకులపోతమ్మ కొబ్బరి సొసైటీ బోర్డ్



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 26

దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో మంజూరైన ఎరువులను కొబ్బరి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొబ్బరి బోర్డు డిప్యూటీ డైరెక్టర్ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ కొబ్బరి సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం హెక్టారు 42,000 విలువచేసి ఎరువలను ఉచితంగా పంపిణీ చేస్తుందని ఈ సబ్సిడీని కొబ్బరి రైతులందరూ ఉపయోగించుకోవాలని అలాగే కొత్తగా మొక్కలు వేసే రైతులకు మొక్కకు 350 రూపాయలు చొప్పున రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని, దమ్మపేట అశ్వరావుపేట మండలాలలో 1500 హెక్టార్లలో లో కొబ్బరి సాగు చేస్తున్నారని ఈ రైతులందరూ ఈ సబ్సిడీ వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, రావి రఘు, మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ సత్యం, గణపా రాము, కర్లపూడి బాలు, స్థానిక కొబ్బరి రైతులు పాల్గొన్నారు

## గాలికుంటు నివారణకు టీకా తప్పనిసరి



ముధోల్: 26మార్చ్(తెలంగాణ పత్రిక)

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసారి అని సర్పంచ్ రుచిత -దిగంబర్ అన్నారు. బుధవారం మండలంలోని విట్టోలి గ్రామంలో సర్పంచ్, పశువైద్యాధికారి రవీందర్ లు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గాలికుంటు వ్యాధి పశువులకు వేగంగా వ్యాప్తి జరుగుతుందన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. టీకాలు వేయించుకోకపోతే పాల ఉత్పత్తి శాతం తగ్గిపోవడం తో పాటు పశువులు తినలేక బలహీనంగా మారుతాయ అన్నారు. దీంతో గ్రామంలో సుమారు 200 పైగా పశువులకు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ శివరాజ్ తో పాటు రైతులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కల్లూర్‌లో అఖండ హరినామ సప్తహ కార్యక్రమం

-హరిణామ స్మరణలో కల్లూర్ భక్తులు.



పోతంగాల్ తెలంగాణ పత్రిక మార్చ్ 26.

పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామస్తులందరి సహకారంతో హనుమాన్ మందిర ప్రాంగణంలో "అఖండ హరినామ సప్తహ" మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. గురువారం నుంచి ప్రారంభమైన ఈ భక్తి సంబరం ఏప్రిల్ నెల 2 తేది వరకు కన్నుల పండువగా కొనసాగనుంది. ఈ ఏడు రోజుల పాటు గ్రామంలోని హనుమాన్ మందిరం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించనుంది. ఉదయం నుండే భక్తులు భజన కీర్తనలతో, కోలాటాలతో స్వామివారిని దర్శించుకుంటున్నారు. గ్రామంలో పండుగ వాతావరణాన్ని కల్పించారు. సప్తహలో భాగంగా ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామూహిక భజనలు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. కల్లూర్ గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో కలిసి భక్తి పారవశ్యంలో మునిగితేలుతూ, ఊరువాడ ఏకమై హరినామ స్మరణలో ఓలలాడుతున్నారు. ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుండటంతో కల్లూర్ గ్రామం ఒక దివ్య క్షేత్రంగా విరాజిల్లుతోందని గ్రామ పెద్దలు ఆలయ కమిటీ నిర్వాహకులు యువకులు తెలిపారు.

## ఊర్కొండపేట ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు

ఊర్కొండ మార్చి 26 (తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటలో ప్రసిద్ధి గాంచిన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం రోజు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 81 రోజుల హుండీలు విప్పి లెక్కించగా రూ 617220/- ఆదాయం రావడం జరిగిందని ఆలయ అధికారులు ఈవో సత్యచంద్రా రెడ్డి తెలిపారు. ఇట్టి ఆదాయంను బ్యాంక్ నందు జమపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి వీణధరి పర్యవేక్షకులు, మాజీ పాలక మండలి సభ్యులు బొందయ్యా గౌడ్, ఆంజనేయులు, మల్లేష్, నాయకులు వహిదోద్దీన్, రవీందర్ గౌడ్, ఆలయ అధికారులు మారుతి రావు, వరలక్ష్మి, అర్చకులు శ్రీనివాస్, ప్రవీణ్,గ్రామ పెద్దలు, యువకులు, సేవా బృందం ,సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో నివసిస్తున్న వివిధ రాష్ట్రాల వారికి కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలి ఎం ఎస్ రాజ్ ఠాకూర్

-తద్వారా సంక్షేమ పథకాలు అందించే వీలుంటుంది.
-పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ పేరుతో ఇబ్బందులు కల్గకుండా చూడాలి.
-అసెంబ్లీ సాక్షిగా రామగుండం అభివృద్ధికి కట్టుబడి ఉన్నా శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్.

గోదావరిఖని మార్చి 26(తెలంగాణ పత్రిక ప్రతినిధి ).



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత 50 ఏళ్ల నుంచి కూలీలుగా పనిచేస్తున్న ఒరిస్సా, ఛత్తీస్ గడ్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన నిరుపేదలు ఇక్కడి పరిశ్రమలలో ఏళ్ల తరబడి పని చేస్తున్నారని వారిని గుర్తించి కులం సర్టిఫికెట్లు ఇవ్వడం ద్వారా సంక్షేమ పథకాలు ఇచ్చే వీలుంటుందని అన్నారు. అంతే కాకుండా ఆ కుటుంబాలలో ఉన్న పిల్లలు ఉన్నత చదువులు చదివే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఎన్టీపీసీ పరిశ్రమలోని వివిధ విభాగాలలో వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అయితే వారికి పోలీసు వెరిఫికేషన్ సర్టిఫికెట్ పేరుతో 1500 వసూలు చేస్తూ నానా రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వర్కర్స్ విషయంలో అధికారులు దృష్టి సారించాలన్నారు. వారికి నార్మల్ రుసుము చెల్లించే వీలుగా అవకాశం కల్పించాలన్నారు.

# నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో మొదటి మున్సిపల్ బడ్జెట్ సమావేశం

-మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీ నవీన్
-మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ పార్టీలకు రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.... ఎమ్మెల్యే బిఎల్ఆర్






మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 26:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం మొదటి బడ్జెట్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో పాల్గొని ముందుగా మైసమ్మ తల్లి దేవాలయం దర్శించుకొని అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీ కౌన్సిల్ ఏర్పాటు అయిన తర్వాత ఏర్పాటు చేసిన మొదటి బడ్జెట్ సమావేశం కావున కౌన్సిలర్స్ అందరూ పార్టీలకు రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. విమర్శలకు, విబేధాలకి తావులేకుండా సామరస్యంగా అందరూ కలిసి పనిచేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలో మూడు రోజులపాటు నీళ్ల సరఫరా బంద్

నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక మార్చి 26.



జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణంలో మూడు రోజులు అంటే మార్చి 28, 29,30 కుళాయి ద్వారా సరఫరా చేసే నీళ్లను బందు చేస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. మాటేగంలోని మిషన్ భగీరథ నేటి శు ద్ధికరణ కేంద్రంలో మరమ్మత్తుల అవసరం పట్టణంలో మూడు రోజులు కుళాయి ద్వారా నీరు సరఫరా బంధు ఉంటుందని, వినియోగదారులు నీటిని పొదువుగా వాడుకోని అధికారులను సహకరించాలని, అత్యవసర పరిస్థితిలో ప్రత్యేమాయగా నేటి సరఫరా చర్యలు ప్రయత్నం చేపడతామని ఆయన కోరారు

## పొదిల ఆనంద్ పార్థివ దేహానికి నివాళులు

-బత్తుల సాయి ప్రసన్న

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 26:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మండలం యాదిగిరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 3వ వార్డ్ మెంబర్ పొదిల బలరామ్ కుమారుడు పొదిల ఆనంద్ కుమార్ స్వర్గస్తులయ్యారు. ఆ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తనయులు యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్ వారి ఇంటికి చేరుకొని అయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. వారితో పాటు సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



ఊర్కొండ మార్చి 26 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీని గురువారం రోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీకి చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ వినిత ధర్మేందర్ రెడ్డిని నియమించారు. గ్రామ పరిధిలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, పాఠశాల మానేసిన పిల్లలు, అనాథ బాలలు మరియు బాలలపై హింస వంటి సమస్యలను గుర్తించి వాటి నివారణకు ఈ కమిటీ పనిచేస్తుందని. బాలల హక్కుల పరిరక్షణ మరియు వారి భవిష్యత్తు కోసం గ్రామ స్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా గ్రామంలో బాలల రక్షణ అందరి బాధ్యత అని చైర్మన్ తెలిపారు. ఈ కమిటీలో ఉప సర్పంచ్, యువజన సంఘం నాయకులు, గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, మహిళా సంఘం అధ్యక్షురాలు, సహాయం సేవ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సభ్యులు ఉన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక మీడియా రాష్ట్ర సెక్రటరీగా లింగమూర్తి నియమకం

నర్సంపేట మార్చి 26 తెలంగాణ పత్రిక



తెలంగాణ చేనేత ఐక్య వేదిక మీడియా రాష్ట్ర సెక్రటరీగా నర్సంపేటకు చెందిన రాంపెల్లి లింగమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్లో నిర్వహించిన కార్యక్రమంలో ఐక్య వేదిక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, కోశాధికారి రఘు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా రాపోలు వీరమోహన్ లింగమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలీల శ్రేయస్సు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం లింగమూర్తి మాట్లాడుతూ తనకు భాద్యతలు అప్పగించిన ఐక్య వేదిక పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మీడియా రాష్ట్ర సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన లింగమూర్తి, తనపై ఉంచిన నమ్మకం బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచిందని లింగమూర్తి అన్నారు. పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడతానని పేర్కొన్నారు.

# మాదన్నపేట రోడ్డు కు మహర్దశ

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మాదన్నపేట రోడ్డు అభివృద్ధి పనులు
-మాదన్నపేట రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్

నర్సంపేట మార్చి 26 తెలంగాణ పత్రిక

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మాదన్నపేట రోడ్డు అభివృద్ధికి మార్గం సుగమమైంది అన్నారు. అతి త్వరలో రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేసి మాదన్నపేట చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా చేస్తామని.. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే బురద,గుంతల సమస్య



నుండి విముక్తి కలిగిస్తామని అన్నారు.నర్సంపేట పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు



కావాలని తెలిపారు.వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్స్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్,శ్రీరామోజు రోజా రాణి,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 26,(తెలంగాణ పత్రిక)

జాతీయ రహదారి 63 విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ ప్రాంతంలో ఆర్మూర్ నుండి చంద్రాపూర్ జాతీయ రహదారి 63 పనులను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను నిబంధనలకు లోబడి చేపట్టేలా అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా



అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నివాసాల నుండి సేకరించిన చెత్తలో ఉపయోగకరమైన వాటిని వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో ఘనంగా శ్రీ మహాలక్ష్మి యాగం.. ఏర్పాట్లు పూర్తి

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 26:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి సంకల్పంతో వారి ప్రత్యేక పర్యవేక్షణలో శ్రీ మహాలక్ష్మి యాగం ఈరోజు నుంచి ప్రారంభం కానుంది. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారు. శ్రీ భూ గోదాదేవి సమేత గోవింద పెరమళ్ళ అనుగ్రహంతో ఈ యాగం నిర్వహిస్తున్నారు. వేలాదిమంది భక్తులు యాగంలో పాల్గొనేందుకు గాను ఏర్పాట్లను పూర్తి చేశారు లోక కళ్యాణార్థం శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నారు. ఈరోజు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలుకు పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుండి ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ వరకు శోభయమానంగా వేలాదిమంది మంగళ శ్రీమూర్తుల మంగళ వాయిద్యాలతో అయినటువంటి



పసుపు కుంకుమలతో అత్యంత వైభవంగా మంగళ వాయిద్యాలతో కారులతో శ్రీ లక్ష్మీనారాయణ లకు స్వాగత నీరాజనాలు ఏర్పాటు చేస్తారు. అనంతరం పూజ పుణ్యాచనం తీర్థప్రసాదాలు కార్యక్రమం ఉంటుంది. ఈరోజు నుంచి మొదలయ్యే శ్రీ మహాలక్ష్మి యాగ కార్యక్రమాలు ఏప్రిల్ ఒకటో తేదీ బుధవారం వరకు కొనసాగుతాయి. ఆ యొక్క యాగ ఏర్పాట్లను



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేస్తున్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి గందె రాము, బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. వారితోపాటు ఎస్సై రాంబాబు, రేపాల పురుషోత్తం రెడ్డి, పాల్వాయి సురేష్, తో పాటు యాగ కమిటీ సభ్యులు ఉన్నారు వేలాదిమంది భక్తులు యాగంలో పాల్గొనేందుకు వీక్షించేందుకు యాగశాల ఏర్పాట్లను పూర్తి చేశారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

చేగుంట మార్చి 26 (తెలంగాణ పత్రిక)

చేగుంట మండలోని కిస్టాపూర్ గ్రామంలో 15 లక్షల ఎన్ ఆర్ జి ఇ ఎస్ నిధుల ద్వారా చేపడుతున్న సీసీ రోడు పనులు గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రావణ్ మరియు వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించిన్న మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అంతరం గ్రామ సమస్యలను వివరించారు,జిల్లా ఇంచార్జీ మంత్రి తో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేద్దాం హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఏఎంసి డైరెక్టర్స్ స్టాలిన్ నర్సింలు, కాశబోయిన శ్రీనివాస్,వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, బోనాల సర్పంచ్ నాగులు,పులిమామిడి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీంపూర్.ఉపసర్పంచి చౌదరి శ్రీనివాస్.మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,గ్రామ కాంగ్రెస్ నాయకులు నారాయణ రెడ్డి,కృష్ణ,లడ్డు,గ్రామ వార్డు సభ్యులు, కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలి

-మద్యం, సెల్ ఫోన్, అతివేగంతోనే ప్రమాదాలు
-అరైవ్- అలివ్ లో ప్రజా ప్రతినిధులు భాగస్వాములై అవగాహన కల్పించాలి
-పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్

పాపన్న పేట, ప్రతినిధి మార్చి 26:(తెలంగాణ పత్రిక)

రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అ లీవ్" కార్యక్రమం లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా" అరైవ్ -అలైవ్" అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ లలో ప్రజలకు ప్రమాదాల నివారణకు తమ వంతు గా ప్రజలకు రోడ్డు భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి అరైవ్-అలైవ్ కార్యక్రమం తో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్న తలంపుతో చేపట్టిన



వారోత్సవాల్లో భాగంగా మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు గురువారం ప్రజా ప్రతినిధులను సైతం అవగాహన సదస్సులో భాగస్వాములుగా చేయాలన్న తలంపుతో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు.వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెలు ఉపయోగించకపోవడంవల్ల జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలంపోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగా



వ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్లో నడపకూడదని తెలియజేశారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్లను ఉప యోగించొద్దని, సెల్ ఫోన్ లో ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు కారణంగా ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఇఓ , వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, శిక్షకులు పోలీసులు ఉన్నారు.

# ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ సైదవ్వ



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 26

పోతంగల్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో పశువులకు ఆవు గేద మూడు నెలలు పైన వయస్సు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని సర్పంచ్ సైదవ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువుల యజమానులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ్ పటేల్ గ్రామ నాయకులు గోపాల్ అధికారులు....మండల పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ సిబ్బంది సుదీర్ గౌడ్ అటెండర్లు భాస్కర్ సతీష్ గోపాలమిత్ర రియాజ్ పసుమిత్ర రాజేష్ పశు పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్ 15 వార్డు ప్రతిభ నగర్ ఇంటింటి నీటి కలెక్షన్



ఆమనగల్లు మార్చి 25 తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా అమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు ప్రతిభ నగర్ కాలనీలో గత 15 ఏళ్లుగా నీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను వార్డు కౌన్సిలర్ ఎంగలి భాగ్యలక్ష్మి రఘు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఇంటింటికి నీటి కనెక్షన్లు కల్పించి, గురువారం నాయకులతో కలిసి ప్రారంభించారు. దీంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జగన్, శివలింగం, గుద్దేటి మహేష్, యాదగిరి, కుమార్ గౌడ్, శివ, సురేష్, ఉమాపతి గౌడ్, జంగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తన రికార్డును తానే బద్దలు కొట్టిన విద్యార్థి



ఇల్లంతకుంట, మార్చి 26 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కందికట్కూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ (రైలుబడి)లో శతక పద్యాల పఠనం చేసిన విద్యార్థులకు బహుమతుల వితరణ కార్యక్రమం నిర్వహించారు. దారం సుశీల ఫౌండేషన్ తరపున డాక్టర్ రఘురామన్ అందించిన బహుమతులను ముఖ్య అతిథిగా హాజరైన నవీన సాహితీ వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాజమౌళి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా 4వ తరగతి విద్యార్థి న్యాత శ్యామ్ కుమార్ 121 శతక పద్యాలు పఠనం చేసి తన పూర్వ రికార్డును తానే బద్దలు కొట్టి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హంగార్గలో ఉచిత కంటి వైద్య శిబిరం

-బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో....



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 26.

పొతంగల్ మండలంలోని హంగార్గ గ్రామంలో బోధన్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దావఖానా వారి సహకారంతో బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ఉదయభాస్కర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 102 మంది కంటి పరీక్షలు చేసుకోగా వారిలో 22 మందికి మోతి బిందు ఉన్నట్లుగా గుర్తించారు. ఆపరేషన్ కొరకు బోధన్ రాకాసిపేట్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి నందు ఆపరేషన్ కొరకు రిఫర్ చేయడం జరిగిందని సితాలే రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉదయ్ భాస్కర్ బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ హనుమాన్లు క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు పటేల్ గ్రామ యువకులు బాలన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాములోరీ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన రామాలయం

**– ఆలయ కమిటీ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి**



ముధోల్:26మార్చ్(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్టా గ్రామంలో గల శ్రీ రామాలయం గురువారం జరిగే శ్రీరాముని కళ్యాణ మహోత్సవానికి ఆలయం విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి,గ్రామ సర్పంచ్ రావుల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా రామునికి అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి జనన కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. అనంతరం కళ్యాణమహోత్సవం జరిపి గ్రామంలో అంగరంగా వైభవంగా శోభాయాత్ర జరుపనున్నట్లు పేర్కొన్నారు. రామనవమి అందరి పండుగ ఇట్టి పండుగను అట్టహాసంగా జరిపి గ్రామ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.గ్రామ దేవుడైన రాముని కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులందరూ సహకారం అందించాలని కోరారు.అష్టా గ్రామ రామాలయం మహోన్నతం అందరికి తెలిసేలా సమిష్టిగా పండుగను నిర్వహించి రాముని ఆశీస్సులు పొందుదామన్నారు. శోభాయాత్ర అనంతరం రామాలయ ప్రాంగణంలో భక్తి గీతాలతో ఆర్కెస్ట్రా నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం సైతం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి శ్రీ రాముని ఆశీస్సులు పొంది విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.ఇప్పటికే రామనవమికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి పంచలోహ విగ్రహాలు అందజేత

ఊర్కొండ మార్చి 26(తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట శ్రీ పబ్బతి అంజనేయ స్వామి వారి ఆలయానికి పంచలోహ విగ్రహాలను అందజేశారు.కల్వకుర్తి పట్టణానికి చెందిన ఇప్పల సునంద ప్రేమ్ కుమార్ వారు శ్రీ రాముడు, సీతమ్మ, లక్ష్మణుడు, అంజనేయ స్వాముల ప్రతిమలను పంచలోహాలతో తయారు చేసిన విగ్రహాలను ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్యచంద్రారెడ్డికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు.దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని అధికారులు పేర్కొన్నారు.

## యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

**–డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్**




మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 26:(తెలంగాణ పత్రిక):–

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ ప్రకారం యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ డిమాండ్ చేశారు. మార్చి 26న డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల పరిష్కారానికై ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లనీయకుండా మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు తెల్లవారుజామున అరెస్టు చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి కై బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. జాబ్ క్యాలెండర్ ను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్స్ వేయాలి. యువత డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలన్నారు. క్రీడా రంగం అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు యూత్ డిక్లరేషన్ అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. లేని పక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. అరెస్టయిన వారిలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, టూ టౌన్ అధ్యక్షులు వదూద్ తదితరులు ఉన్నారు.

# సరస్వతి శిశు మందిర్ లో శ్రీరాముని జయంతి

**– విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

ముధోల్:26మార్చ్ (తెలంగాణ పత్రిక)

ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని మర్యాద పురుషోత్తముడు హిందువుల ఆరాధ్యదైవం హిందుత్వానికి ప్రతీకగా నిలిచిన "శ్రీరాముని జయంతినిష, శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సహ ఆచార్యులు రాజశ్రీ శ్రీరామ నవమి విశిష్టతను తెలియజేయగా, ప్రధానాచార్యులు సారథి రాజు విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం గురించి వివరించారు.ఈ సందర్భంగా ముత్యాల కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రీ రామున్ని ఆదర్శంగా తీసుకుని అతని గుణగణాలు పెంపొందించుకుని ఉత్తమ భావి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, శ్రీ రామ



నవమి గురించి, శ్రీ సరస్వతీ విద్యాపీఠం గురించి సంక్షిప్తంగా తెలుపుతూ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల స్థాపన గురించి దాని వికాస యాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్,




పాఠశాల సమితి ఉపాధ్యక్షులు ముత్యాల కిషన్, అధ్యక్షులు కొండావార్ సంజీవ్, కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్ ,సహ కార్యదర్శి దర్బార్ నవీన్, ప్రబంధకారిణి సభ్యులు కంది మానాజీ , కందొల్ల దత్తాత్రి , ఆచార్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**–రూ. లక్ష జరిమానా విధించిన కోర్టు**

**–జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**

మెదక్,జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 26

మహిళలు, చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. తుప్రాన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడిని కోర్టు దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు వెల్లడించారు.తుప్రాన్ పీఎస్ పరిధిలోని జండపల్లి గ్రామానికి చెందిన సోమగారి భాస్కర్ (27) బాలికపై లైంగిక దాడి పలుపడినట్లు ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ సమగ్రంగా విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించి, పక్క ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావల్లి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు,జరిమానా మొత్తాన్ని బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని కోర్టు ఆదేశించిదని తెలిపారు.కేసు విజయవంతంగా నడిపించడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య, భారోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కే. స్వేత కీలక పాత్ర పోషించారు. తూప్రాన్ ఎసై గంగరాజు,




జిల్లా లైజనింగ్ ఆఫీసర్ బి. విఠల్, పీసీలు జి. కృష్ణ, సీడిఓ నాగరాజు తదితరులు సమన్వయం చేశారు.ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# గాంధారిపల్లి ఎంపీపీఎస్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 26 :(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని గాంధర్ పల్లిఎంపీపీఎస్ పాఠశాలలో గురువారం రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం గా హర్షవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులుగా అమూల్య, సారిక, భవాని, మేఘన, కార్తీక్, సాత్విక్, ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హెచ్ఎం. శ్రవణ్, పి.వీరయ్య,




ఎంఇఓ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభతో గ్రామ అభివృద్ధికి కృషి

**– సర్పంచ్ మాదుగుల మహేష్**

ఊర్కొండ మార్చి 26(తెలంగాణ పత్రిక)



నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మాదుగుల మహేష్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేయాలని, అదేవిధంగా గ్రామ అభివృద్ధి పై అందరం కలిసి ఐక్యంగా కృషి చేయాలని గ్రామ వార్డు సభ్యులకు, నాయకులకు సూచించారు.గ్రామంలోని నూతన సిసి రోడ్ల నిర్మాణం, నీటి సమస్య, పారిశుధ్యం పై సమావేశంలో చర్చించారు. గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా నియంత్రించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి ఇందిర, వార్డు సభ్యులు, నాయకులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు

## దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మురళి మోహన్

తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 26



దమ్మపేట బార్ అసోసియేషన్‌కు ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో మురళి మోహన్ అధ్యక్షుడిగా విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో ఆయన ప్రత్యర్థి హరి సతీష్ కుమార్‌పై నాలుగు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా మురళి మోహన్‌ను సహచర న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. తనపై నమ్మకం ఉంచి విజయం సాధించేందుకు తోడ్పడిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తగూడ గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ నందు ఎంపికలు

**–ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు దేశీరాం**

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం:– మార్చి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–



మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ నందు, 5వ తరగతిలో కేవలం గిరిజన (ఎస్టి) బాలురులతో 40 సీట్లను, బ్యాటరీ టెస్ట్ ద్వారా ఖాళీలను పూరించుట కొరకు, ఈనెల 28, 29, 30 తేదీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాతిపదికన, కొత్తగూడ మండలం లోని స్పోర్ట్స్ పాఠశాల యందు ఎంపికలు నిర్వహిస్తారని, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు దేశీరాం గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. కావున, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రస్తుతం 4వ, తరగతి చదువుతున్న గిరిజన (ఎస్టి) బాలురులకు ఆహ్వానం పలుకుతున్నారని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం తెలియజేశారు.

## ఎత్తోండ పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 26.



కోటగిరి మండలంలోని ఎత్తోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆకస్మితంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయుల హాజరు పట్టికను విద్యార్థుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థులు పరీక్షలు వారి స్థానాల పై విద్యార్థుల భాష గణితము ఇంగ్లీష్ సబ్జెక్టులపై విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడ్డ విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వెనుకబడి విద్యార్థుల పట్ల ప్రత్యేక తరగతులకు నిర్వహించాలన్నారు.ఆయన వెంట స్థానిక సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తహసిల్దార్ గంగాధర్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనుల కు శంకుస్థాపన చేసిన సర్పంచ్



కామారెడ్డి ,మార్చ్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపల్లి గ్రామంలో గురువారం ఎన్ఆర్ఈజీఎస్నిధులో మంజూరైన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ వెన్నెల భానుశ్రీ సిద్దరములు చేశారు .కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ వెన్నెల భానుశ్రీ సిద్దరములు , ఉపసర్పంచ్ జాలిగామ స్వామి, పంచాయితీ కార్యదర్శి సౌందర్య , మాజీ దోమకొండ జడ్పీటీసీ తిర్మలగౌడ్ , బీబీపేట వైస్ ఎంపీపీ కాపేర రవీందర్ రెడ్డి , దోమకొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీతరాం మధు జాలిగామ రాజు,మాజీ సర్పంచ్ నాంపల్లి , మాజీ ఉపసర్పంచ్ స్వామి , పాలక వర్గ సభ్యులు రమేష్, పుట్ట రాజు, ప్రవీణ్, సరోజన, రుచిత , మల్లవ్వ, దేవవ్వ , గ్రామస్తులు , ఉమడి దోమకొండ మండల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసిన మాదిగ ఐక్యవేదిక నాయకులు

కొత్తగూడెం, మార్చి 26: తెలంగాణ పత్రిక



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగ ను మాదిగ ఐక్యవేదిక నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ కార్యక్రమాల నిమిత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన ఆయనను సుజాతనగర్ మండలంలోని కాకర్ల గ్రామంలో ఐక్యవేదిక ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుజాతనగర్ మండల పరిధిలోని రాఘవాపురం, సింగభూపాలెం గ్రామాలలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. నాయకులు పూలబొకే అందించి శాలువాతో సత్కరించగా, ఆయన సానుకూలంగా స్పందించి విగ్రహాల ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ హామీపై ఐక్యవేదిక నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షుడు వేల్పుల భాస్కర్, కార్యదర్శి గుండేటి వెంకట రాములు, సహాయ కార్యదర్శి కేసుపాక వెంకటేశ్వర్లు, మండల నాయకులు వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలం సందర్భంగా బావులలో, రిజర్వాయర్ కుంటల దగ్గర పిల్లలపై జాగ్రత్త వహించాలని

-వార్డుల్లో డప్పు తో చేసి ప్రచారం చేయాలని కమిషనర్ కోరిన 9వ కౌన్సిలర్ శివ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)



ఐజ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల లో గల విద్యార్థులు చెరువులో, బావులలో, కెనాల్ లో, వాగులో, కానీ ఈతకు అని వెళ్లి ప్రమాదాలకు గురి కాకుండా విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల కు అయిజ మున్సిపాలిటీ తరపున ఒక అనౌన్స్మెంట్ చేయుట గురించి. ఏమనగా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో గల విద్యార్థులు స్కూల్ అయిపోయిన తర్వాత, కానీ వేసవి సెలవుల్లో కానీ స్నేహితులతో కలిసి బావులలో ,చెరువులలో ,కెనాల్లో లేదా వాగులను ,ఈతకు అని వెళ్లి ప్రతి సంవత్సరం అనేక మంది విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారు. అందుకని ఈ సంవత్సరం మన ఐజ మున్సిపాలిటీ పరిధి ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రమాదానికి గురి కాకుండా ఉండాలని మంచి ఉద్దేశంతో ఐజ మున్సిపాలిటీ తరపున విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అవగాహన కల్పించే విధంగా మన మున్సిపాలిటీ లో రోజు వారిగా చెత్త సేకరణకు తిరిగే వెహికల్స్ లో ఒక అనౌన్స్మెంట్ (వాయిస్ రికార్డింగ్ )తయారు చేయించి వార్డుల గుండా తిరుగుతూ అనౌన్స్మెంట్ వినిపించడం వల్ల విద్యార్థులలో వారి తల్లిదండ్రులు కొంతైనా మార్పు వస్తుంది. అనే ఉద్దేశంతో ఈ యొక్క ఆలోచన చేయడం జరిగింది మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ , అయిజ కమిషనర్ , అయిజ మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు ఈ యొక్క కార్యక్రమానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా వహించాలని కోరారు...

# భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు







-డ్రోన్ కెమెరాలు,సీసీటీవీల పర్యవేక్షణలో భద్రాచలం పట్టణం.
-భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 2000 మంది పోలీసులతో ప్రత్యేక నిఘా.
-ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు.
-ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 26

శుక్రవారం నాడు జరగనున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం, శనివారం నాడు జరగనున్న పట్టాభిషేకం మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. సుమారుగా రెండు వేల మంది పోలీసులతో ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ మరియు ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు.భద్రాచలం పట్టణం మొత్తం డ్రోన్ కెమెరాలు,సీసీటీవీలతో నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు.భద్రాచల పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులపాటు పోలీసు వారు విధించే ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.

# లింగుపల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతి, గ్రామ సంఘ భవనానికి భూమి పూజ. అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సమీక్షించి , నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గృహప్రవేశానికి పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లను వచ్చేనెల 6వ తేదీన ప్రారంభించేందుకు సిద్ధం చేయాలనిఅధికారులనుఆదేశించారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల మల్లవ్వ శివ, పెద్దోళ్లచంద్రకళ,పెద్దవ్వ, కవితలు నిర్మించుకుంటున్న ఇళ్లను నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, సంబంధిత అధికారులు పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు అదేవిధంగా గ్రామ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆరోగ్యం, సంక్షేమంపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారిని ఎత్తుకొని ప్రేమగా ఆప్యాయంగా పలకరించారు. అంగన్వాడి కేంద్రంలోని మెనూ ను పరిశీలించడం తో పాటు స్టోర్రూమ్ ను తనిఖీ చేసి సరుకుల నాణ్యతను పరిశీలించారు. అలాగే గుడ్ల బరువు, నాణ్యతను కూడా తనిఖీ చేసి, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన అవసరాన్ని సిబ్బందికి సూచించారు ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వంచేపడుతున్న కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, అడిషనల్ డిఆర్ఓ విజయలక్ష్మి, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే ప్రమాదాల నివారణ సాధ్యం

-మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు
-ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
-ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 26






రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మెదక్ టౌన్ పరిధిలోని బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో Arrive Alive మూడో విడత కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ విద్యార్థులకు, యువతకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో తలకు గాయాలు తగ్గి ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధిక వేగంతో డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, సెల్ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్ వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలనిపేర్కొన్నారు.రాంగ్రూట్లోప్రయాణించడం ,ఓవర్టేకింగ్ సమయంలో జాగ్రత్తలు పాటించకపోవడం కూడా ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, పీయూసీ (PUC) వంటి అవసరమైన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. చిన్నారులు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల సహకారం ఉంటేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ ఇన్స్పెక్టర్ మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరుగురికి ప్రాణం పోసిన పోలేపాక రాజు

-ఆపదలో ఉన్నవారికి తన భర్త అవయవాలను దానం చేసి ప్రాణదాతగా నిలిచిన దౌడు ఉమ
-అభినందనలు తెలిపిన వైద్యులు సిబ్బంది

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 26 తెలంగాణ పత్రిక





వరంగల్, గిర్మాజిపేట ప్రాంతానికి చెందిన పోలెపాక రాజు అనే యువకుడు దురదృష్టవశాత్తు ఇంటివద్ద బాత్రూమ్ లో కాలుజారిపడి, కిమ్స్ హాస్పిటల్, హైదరాబాద్ లో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ ద్వారా తేది 25/03/2026 రోజున మరణించగా వారి కుటుంబ సభ్యులు పెద్ద మనసు తో ఆలోచించి బ్రెయిన్ డెత్ అయిన పోలెపాక రాజు అవయవాలను దానంచేసి మరో ఆరుగురికి ప్రాణం పోసి రాజు ని చిరంజీవిని చేశారు. బ్రెయిన్ డెత్ అయిన పోలెపాక రాజు భార్య మన గీసుకొండ గ్రామ ఆడబిడ్డ... దౌడు సాయిలు చిన్నకూతురు దౌడు ఉమ... తన భర్త మరణించిన పుట్టెడుదుఃఖంలో ఉన్నప్పటికీ, విశాల దృక్పథంతో ఆలోచించి, పెద్ద మనసు చేసుకుని తన భర్త అవయవాలను దానంచేసి ఆపదలో ఉన్న మరో ఆరుగురికి ప్రాణం పోసిన దౌడు ఉమకి హృదయపూర్వక ధన్యవాదాలు .అవయవ దాన అమరుడు "పోలెపాక రాజు" కి జోహార్లు

# వడగండ్ల వానతో పంటలకు భారీ నష్టం రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ

కామారెడ్డి, మార్చ్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాలలో ఇటీవల కురిసిన వడగండ్ల వాన కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా పెద్ద మల్లారెడ్డి చెరువు కింద సుమారు ఒక వెయ్యి ఎకరాల్లో సాగు చేసిన వరి పంట పూర్తిగా (100%) నష్టపోగా, మామిడి, మొక్కజొన్న, కూరగాయల పంటలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెంటనే స్పందించి నష్టపోయిన గ్రామాల్లో పర్యటించారు. పంటలు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాధిత రైతులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో సమావేశమై వెంటనే పంట నష్టం సర్వే చేపట్టి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదిక అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. రైతుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి వారికి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ఈ కష్టకాలంలో ప్రభుత్వం వారి వెంటే ఉంటుంది. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. నష్టపోయిన ప్రతి ఎకరాకు సరైన పరిహారం అందేలా కృషి చేస్తాను అని అన్నారు. రైతులకు అండగా నిలుస్తూ, నష్టపరిహారం త్వరగా అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ



చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు సుతారి రమేష్, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, డిసిసి ఉపాధ్యక్షులు గంపప్రసాద్, ఐరేనీ సందీప్, దేవరాజు గౌడ్, గాల్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి, మహమ్మద్ సలీం,, భూమా గౌడ్, మహేష్, రాజబాబు గౌడ్ ,లింగ రెడ్డి,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 112మంది మందు బాబులకు జరిమానాలు

-వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్.

వేములవాడ, మార్చి, 26, తెలంగాణ పత్రిక

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 112 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా 86 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 26 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో




వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వరంగల్‌జిల్లా/చెన్నారావుపేట/ మార్చి 26 తెలంగాణ పత్రిక

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి చెన్నారవుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు పాల్గొన్నారు. కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని రోగుల నమోదు పుస్తకం, హాజరు నమోదు పుస్తకం, ఔషధ నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా




ఉంచాలని, విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందిని ఆదేశించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురైన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి ప్రాణాపాయం జరగకుండా చూడాలని సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది సహకారంతో పరిసరాల్లో పరిశుభ్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, కలెక్టర్ సూచనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకూలంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సరోజ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తలమడ్ల ప్రాథమిక పాఠశాలకు ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ ఫర్నిచర్ విరాళం

కామారెడ్డి, మార్చ్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారాజంపేట మండలం తలమడ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలకు ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ వారు సుమారు రూ.2.5 లక్షల విలువైన ఫర్నిచర్ , ఇతర సామగ్రిని విరాళంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ కుమార్ గౌడ్ అభ్యర్థన మేరకు ఈ సహాయం అందింది.ఈ సందర్భంగా గ్రూప్ మేనేజ్‌మెంట్ తరఫున జీఎం సుధాకర్ రెడ్డి చొరవతో 24 డ్యూయల్ డెస్క్‌లు, 5 క్లాస్‌రూమ్ టేబుల్స్, ఒక కంప్యూటర్, ప్రింటర్ (స్కానర్, జీరాక్స్ సదుపాయంతో), ఒక ఆర్‌ఓ వాటర్ ఫిల్టర్, 10 ఆఫీస్ కుర్చీలు పాఠశాలకు అందజేశారు.ఈ సేవా కార్యక్రమం పట్ల గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది ఎస్ఆర్ హాచరీస్ గ్రూప్ అధినేతలకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ సందర్భంగా గ్రూప్ జీఎం సుధాకర్ రెడ్డి, మేనేజర్లు ఒబ్లేష్, శివకుమార్, శ్రీనివాస్‌లకు గ్రామస్థుల తరఫున, పాఠశాలల తరఫున సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ణాల లక్ష్మి జగదీష్, ఉపసర్పంచ్ నర్మల వెంకట్, మండల విద్యాధికారి పూర్ణచందర్, వార్డు సభ్యులు, పాఠశాల




ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.అనంతరం సర్పంచ్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మండల విద్యాధికారి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# రాష్ట్ర రవాణా శాఖ సమీక్షా సమావేశంలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

ఈరోజు హైదరాబాద్ లోని అసెంబ్లీ కమిటీ హాల్లో రాష్ట్ర రావాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని గద్వాల నియోజకవర్గంలోని ఆర్టీసీరవాణా వ్యవస్థకు సంబందించిన వినతిపత్రం అందజేసి సమస్యలను మంత్రిగారికి వివరించడం జరిగింది దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు గద్వాల ఎమ్మెల్యే మంత్రివర్యులకు సమస్యలు వివరిస్తూ గద్వాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యాలు మెరుగు పర్చాలని, ప్రతి గ్రామానికి బస్టాండ్ లను నిర్మించి ప్రాథమిక సౌకర్యాలు ఏర్పార్చాలని, రాష్ట్రంలో కొత్తగా వచ్చే ఎలక్ట్రికల్ బస్సులను అధిక మొత్తంలో కేటాయించాలని, గద్వాలలో నూతన ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ నిర్మించాలని, గద్వాల బస్టాండ్ లొ అన్ని మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలొ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ మంత్రి జూపల్లి కృష్ణారావు మంత్రి శ్రీమతి సీతక్క మంత్రి వివేక్ వెంకటస్వామి గారు మేనేజింగ్ డైరెక్టర్ ఆర్టిసి మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ రవాణా ఐఏఎస్ వికాస్



రాజుగారు మరియు ఇతర రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో 'పోరు దీక్ష' పోస్టర్ ఆవిష్కరణ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

నేడు ఐజ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ నివాసం వద్ద బిఆర్ఎస్ విద్యార్థి విభాగం (బిఆర్ఎస్వి) ఆధ్వర్యంలో నిర్వహించనున్న "పోరు దీక్ష" కార్యక్రమ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ఆధ్వర్యంలో జరగగా, మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగుల కోసం కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పోరు దీక్షను చేపడుతున్నారు. ఇందులో భాగంగా మార్చి 30వ తేదీ సోమవారం నాడు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం ముందు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులునాగర్ దొడ్డి వెంకట రాములు, మల్లికార్జున రెడ్డి , గుడిదొడ్డి హనుమత రెడ్డి , టౌన్ ప్రెసిడెంట్ మధు మాస్టర్ , కౌన్సిలర్లు, బిఆర్ఎస్వీ మరియు యూత్ విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థి మరియు నిరుద్యోగ లోకానికి అండగా ఉంటామని ప్రకటించారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ హక్కుల సాధన కోసం మార్చి 30న జరిగే ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు...

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల, మార్చి 26 తెలంగాణ పత్రిక):

మండలం లోని గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, విశ్రాంత ఉపాధ్యాయులు ఆకవరం నర్సింహారెడ్డి అనారోగ్యంతో బుధవారం కన్నుమూయగా గురువారం పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఝాన్సీ రెడ్డి ఓదార్చారు. నరసింహారెడ్డి మృతి పట్ల ఆమె ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన నరసింహారెడ్డి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా, గ్రామ సర్పంచిగా గ్రామ అభివృద్ధి కోసం అనేక సేవలు చేశారని కొనియాడారు. గ్రామానికి ఆయన చేసిన సేవలను గ్రామ ప్రజలు మరిచిపోరని నరసింహారెడ్డి చిరస్మరణీయుడిగా ఉంటారన్నారు. ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ నరసింహారెడ్డి కుటుంబానికి అండగా నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్, నాయకులు తోటకూరి పాండు కృష్ణ, మండల నాయకులు, గ్రామ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కులగనల సర్వే ఒకటి బందీగా నిర్వహించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




సెన్సస్--2027కు సంబంధించిన దశ--1 గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం నిర్వహణపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని పలు సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2026 మే 11 నుండి గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు సమగ్ర శిక్షణ ఇవ్వబడుతున్నదని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ ట్రైనర్లు తదితరులకు గత మూడు రోజులుగా అవగాహన కల్పించబడినట్లు పేర్కొన్నారు.సెన్సస్--2027 పనులలో భాగంగా ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా యాప్‌ల వినియోగం, గృహ గణనలో ఉండే 34 ప్రశ్నలపై సంపూర్ణ జ్ఞానం కలిగి ఉండడం అవసరమని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణలో సిపిఓరఘునందన్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లిలో రోడ్డుకి అడ్డంగా వున్నా చెట్లను తొలగించిన గ్రామ సర్పంచ్

-నిమ్మల రజిత- శ్రీనివాస్..

వీణవంక ప్రతినిధి, మార్చి 26(తెలంగాణ పత్రిక ).



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గురువారం చల్లూర్ నుండి మల్లారెడ్డిపల్లి వరకు రోడ్డుకు ఇరువైపుల చెట్లు అడ్డం ఉండటం వల్ల బస్సు రావడానికి రాత్రి సమయంలో ప్రయాణం చేసే ప్రయాణికులకు పెను ప్రమాదాలు పొంచి ఉండి, కొన్ని సందర్భాల్లో ఇబ్బందికరంగా రోడ్డు ఉండడం గమనించిన సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్ రోడ్డుకు ఇరువైపుల చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అర్సం శ్రీనివాస్, మూడో వార్డ్ మెంబర్ కర్రె నాని యాదవ్, ఐదో వార్డ్ మెంబర్ తడిగొప్పుల భవాని కుమారస్వామి, టాక్టర్ ప్రెసిడెంట్ నిమ్మల రాజయ్య, బండారి రవి, రాయనవేని తిరుపతి, చంద్రారెడ్డి, నిమ్మల కళ్యాణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన రామాలయం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 26



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలోనీ రామాలయంలో శ్రీసీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి నేడు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది కళ్యాణ అనంతరం అన్నప్రసాద కార్యక్రమం కలదు శ్రీరామనవకి ఆలయాన్ని విద్యుత్ దీపాలు పూల మాలలతో అందంగా ముస్తాబు చేశారు శ్రీరామనవమి రోజున ఆలయానికి వేలాది భక్తులు దర్శించుకోవడానికి వచ్చి రాముల వారి దర్శనాన్ని చేసుకుని వారి మొక్కలని తీర్చుకుంటారు బ్రహ్మోత్సవాలు ఈనెల 25 మొదలై ఏప్రిల్ 5 వరకు ముగుస్తాయి అందులో 27వ తారీఖున మహా కళ్యాణం ఏప్రిల్ 3న గరుడ సేవ 4న రథోత్సవం తో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి

## సిరిసనగండ్ల ఆలయంలో మాస కళ్యాణం జరుపుకున్న శ్రీసీతరాముడు

తెలంగాణ పత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని సిరిసినగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం రోజున సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం దేరాం వంశస్థులు నిర్వహించారు . సీతారామచంద్ర స్వామునీ సిరసనగండ్ల గ్రామం నుండి భక్తుల మధ్యలో నుంచి ఊరేగింపుగా అయోధ్య నగర్ లో ఉన్న గుట్టపైకి తీసుకొచ్చి సీతారామచంద్రస్వామికి మసకళ్యాణం జరిపించడం జరుగుతుంది. ఈ మాస కల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వీక్షించారు. ఎన్నడూ లేని విధంగా భక్తులు అధిక సంఖ్యలో రావడం విశేషం. ప్రతి ఏడాది మాస కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరుగుతుంది. ఆలయ కమిటీ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా కళ్యాణాన్ని జరిపించారు .ఈ మాస కళ్యాణానికి ముఖ్య అతిథులుగా చారగొండ మండల ఎమ్మార్వో, అధికారులు మరియు ఎస్సై వీరబాబు దంపతులు పాల్గొన్నారు. సీతారాముడు కళ్యాణం కనువిందులుగా పూజారులు జరిపించారు. భక్తులందరూ సీతారామచంద్రస్వామి దర్శించుకొని తమ కోరికలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలనుకుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ

కామారెడ్డి ,మార్చ్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుజాల్పూర్ రాంచంద్ర రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి బీబీపేట్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ నాగిరెడ్డి కుటుంబసభ్యులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అని గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతులు తెలిపారు మీ కుటుంబాలకు అండగా ఉంటానని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి మన ఇసుక వాహనంతో సరఫరా





-ఇసుక కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇబ్బందులు రావద్దు

-ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

-కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 26, తెలంగాణ పత్రిక

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చే నెల (ఏప్రిల్) ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక సరఫరా అవుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం, ఇసుక సరఫరా తదితర అంశాలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ఆన్లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ఆమోదించిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఇబ్బందులు రావద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని, ఆయా ఇసుక రీచ్లను రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ఇటుక ఇటుక బట్టీలు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత సమయంలోనే ఇసుక సరఫరా చేయాలని ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం నిఘా పెడతామని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీఎస్పీ నాగేంద్రచారి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, నీటి పారుదల, భూగర్భ జల, అధికారులు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ ఉంచిన 54 సిలిండర్లు జప్తు

తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా మార్చి 26



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గాం సమీపంలో సంతోష్ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ యజమాని ఇంట్లో రెవిన్యూ అధికారులు సంయుక్తంగా గురువారం దాడి చేశారు. శాస్త్రి నగర్ లో గల సంతోష్ డీలర్ నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 54 సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వినియోగదారులకు సరైన సమయంలో సిలిండర్లు సరఫరా చేయకుండా, బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని ఆరోపణ నేపథ్యంలో ఈ దాడులు జరిగినాయి. దీని మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అధికారులు తెలిపారు

## కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,మార్చ్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం రోజున జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చేతులు మీదుగా నూతన డైరీ-2026 ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా ఉద్యోగుల జేఏసీ సంబంధించిన రెండవసారి ముదిరించినందుకు గాను జిల్లా కలెక్టర్ జేఏసీ అధ్యక్షులకు ,జేఏసీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప అధ్యక్షుడు అరుణ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఉప అధ్యక్షులు అనసూయ,మునీర్,ఇక్రమ్, సంయుక్త కార్యదర్శి నగేష్ , మహిళ సంయుక్త కార్యదర్శి అనిత జేఏసీ కార్యవర్గ సభ్యులు మహేష్, పరమేశ్వరి, తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

-అపరిశుభ్రత కనిపిస్తే కఠిన చర్యలకై ఆదేశాలు

-ప్రణాళికా బద్దంగా చదివితే మంచి ఫలితాలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)





గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గణితం పరీక్షకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు ఇప్పటిదాకా అసలే చదవని పాఠ్యాంశాన్ని ప్రస్తుతం చదివితే లాభం లేదని, ఇప్పటికే చదివిన పాఠ్యాంశాలను పునఃశ్చరణ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రంలో ప్రశ్నాపత్రం చదివాక ముందుగా వారికి బాగా వచ్చిన ప్రశ్నలను ఎంచుకొని సమాధానం రాయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఎక్కువ మార్కులు తెచ్చుకునేలా సాధన చేయాలని, వంద శాతం ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం గురుకుల విద్యాలయంలోని వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు. వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. ఫుడ్ కమిటీ సభ్యులుగా ఉన్న విద్యార్థులతో మాట్లాడి ఎప్పటికప్పుడు మెనూ ప్రకారం రుచికరంగా, శుభ్రతతో వంటలు చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల వసతి భవనంలో కలెక్టర్ పర్యటించారు. మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, గురుకుల భవనాలకు పెయింటింగ్ చేయించాలన్నారు. ప్రభుత్వం గురుకుల విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని, తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు....

# మాదకద్రవ్యాల దుష్పవాలపై విద్యార్థులకు అవగాహన





-వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 26 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని సీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివే ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదివే విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై హిందీ ఉపాధ్యాయురాలు రేణుక దేవి గురువారం అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల మానవ శరీరంపై మెదడు మీద ప్రభావం చూపే పరిణామాలపై అవగాహన కల్పించారు. కొన్ని వైద్య ప్రయోజనాల కోసం మార్గ ద్రవ్యాలను వాడుతారు కానీ నేరుగా మానవులము వాడి దుర్వినియోగం చేస్తే ప్రమాదకరమని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ మెదడు పనితీరు తగ్గిపోయి జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని సూచించారు. ఊపిరితిత్తులపై ప్రభావం చూపి డిప్రెషన్లో వెళ్లపోతారని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి విద్యార్థులుగా ఎదిగి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మాదకద్రవ్యాల వ్యతిరేకంపై విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయసుధ శైలజ నవనీత సునిత అర్చన రాధిక ప్రియదర్శిని ప్రశాంతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# 17వ విడత సామాజిక ప్రజావేదిక




నర్సంపేట మార్చి 26 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండల 17వ విడత సామాజిక పనికి ప్రజా వేదిక మండల కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ మరియు జడ్పీ సీఈవో రాంరెడ్డి సార్ వివిధ గ్రామాలలో ఆడిటు చేసిన నివేదికలను చదివి వినిపించిన వాటికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్ర మాములో అడిషనల్ డిఆర్డిఓ శ్రీవాణి , ఎంపీడీవో అరుంధతి , డివిఓ అలువేలు , మాధవి , ఎం పి ఓ శ్రీధర్ గౌడ్, ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, క్లస్టర్ టిఏలు సుధాకర్, సురేష్ లు, సోషల్ ఆడిట్ ఎస్టియం విజయ్ కుమార్ , ఎస్ఆర్పి కవిత, పంచాయతీ కార్యదర్శిలు, టెక్నికల్ అసిస్టెంట్ లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో బిజెపి నాయకుడు ఇంజమురి నర్సింహా

-వెల్జాల్ చలివేంద్రం,3రోజులగా మజ్జిగ పంపిణి

రంగారెడ్డి,మార్చి 26(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ బీజేపీ నాయకుడు ఇంజమురి నర్సింహా వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు మజ్జిగ పంపిణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంజమురి నర్సింహా మాట్లాడుతూ వెల్జాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన




చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్.బిఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని,భారతీయ జనతా పార్టీ నేర్పిన స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్, విజయ్ యాదవ్, శ్రీశైలం గౌడ్, చింతకాయల రాము, ఆయిల్ రాఘవేందర్ గౌడ్, శివ విజయ్ కుమార్, సత్యం గౌడ్, గుంత రవికుమార్, షఫీ, లింగమయ్య, బాలస్వామి, ఆంజనేయులు, కృష్ణ, రాజు, చందు, అయ్యపు రెడ్డి, పృధ్వి, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు...

# బాధ్యతతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

-ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.
-కొత్తూరు నాట్కో హై స్కూల్ ల్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, నివారణపై అవగాహన.

రంగారెడ్డి,మార్చి 26(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించి,బాధ్యతతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని షాద్ నగర్ ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ అన్నారు.గురువారం అరైవ్, అలైవ్ ట్రాఫిక్ పోలీస్ ట్రాఫిక్, రోడ్డు భద్రత కార్యక్రమం లో భాగంగా (హిప్పో క్యాంపస్) హై స్కూల్,కొత్తూరు లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశాలపై అవగాహన



కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ,,,యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, రాంగ్ సైడ్ డ్రైవింగ్తో ఎక్కువ ప్రమాదాలు జరిగాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని, బైక్ నడిపే ప్రతి ఒక్కరూ



హెల్మెట్ ధరించాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన డిపార్ట్మెంట్లో ఉన్న మనమందరం ముందుగా ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు...

# రాంపూర్ అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా అక్షరభ్యాసం,సామాజిక వేడుకలు

రంగారెడ్డి,మార్చి 26(తెలంగాణ పత్రిక ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో అంగన్వాడి, 1, 2 కేంద్రాలలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం,సామాజిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ శాంతి రేఖ, సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి సిడిపీఓ శాంతిరేఖ మాట్లాడుతూ. ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని వారు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు పోషకాహారం, ప్రాథమిక విద్య మరియు ఆరోగ్య అవగాహన అందించడం ద్వారా వారి భవిష్యత్తును



బలోపేతం చేయడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని వారు పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ. మొట్ట మొదటిగా చిన్నారులు అంగన్వాడి కేంద్రాల్లోనే అభ్యాసిస్తారని పిల్లల భవిష్యత్తు అంగన్వాడి టీచర్ల బాధ్యత ఉందని అన్నారు. చిన్నారుల మొదటి మెట్టు అంగన్వాడి కేంద్రం నుండే అభ్యాసం ప్రారంభం అవుతుందని తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు



అంగన్వాడి టీచర్లు తీర్చేదిద్దాలని కొనియాడారు. చిన్నారుల సామాజిక వేడుకల ఆనందోత్సాహాలు, కోలహాలతో కొనసాగాయి. చిన్నారులకు అంగన్వాడీ సిబ్బంది బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, అంగన్వాడి సూపర్వైజర్ తిరుమల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పావని, కబీర్ అంగన్వాడి ఉపాధ్యాయులు మాధు పద్మ, పోగుల లక్ష్మీదేవి, ఆయాలు మీసాల సునీత, కాకి నాగమణి, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు. .

# కొలన్ హన్మంత్ రెడ్డి చోరువు తో సీసీ రోడ్డు ప్రారంభం

కుత్బుల్లాపూర్/ మార్చి/ 26 (తెలంగాణ పత్రిక):

నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ విలేజ్, ఇంద్రన్న కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా సదురు అధికారులతో మాట్లాడి జిహెచ్ఎంసి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని సీసీ రోడ్లను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాలనీ నిర్మాత కుంచెల సైదప్ప, కుంచల రాము, సరళ, లక్ష్మన్న, పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, సభావత్ రామచందర్ నాయక్, క్యాంటీన్ నాగరాజు వెంకట్ రెడ్డి, గట్టయ్య, ఆనంద్, మోహన్ రెడ్డి, శ్రీకాంత్ పంతులు, సంపత్ పంతులు, వాసు, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, విష్ణు, రామకృష్ణ, మల్లేష్, రజినీకాంత్, నాని, ప్లంబర్ శీను, మోహన్, శ్రీను, మహేష్, కనకరాజు, వెంకటలక్ష్మి, సత్యవతి, రమణబాబు,



రాయుడు, కుంచాల, పాల బిందెల శ్రీనివాస్, శేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞన్న మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు

-సీనియర్ జర్నలిస్టు రచ్చ విజయ్ కుమార్ కు ఘన నివాళి



దేవరుప్పుల, మార్చి 26 (తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా సీనియర్ జర్నలిస్టు రచ్చ విజయ్ కుమార్ పత్రికారంగానికి చేసిన సేవలు మరువలేని పలువురు జర్నలిస్టులు అన్నారు. విజయ్ కుమార్ (75) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే.. జనగామకు చెందిన సీనియర్ జర్నలిస్టులు నల్ల లక్ష్మీపతి, మాదంశెట్టి వేణుమాధవ్ గుప్తా, చింతకింది కృష్ణమూర్తి, మన చౌరాస్తా ఎడిటర్ ఉప్పలంచి నరేందర్ గురువారం హైదరాబాద్ లోని విజయ్ కుమార్ స్వగృహంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పాటు వివిధ దినపత్రికల్లో పనిచేసి విజ్ఞన్న అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు అన్ని వర్గాల ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఆయన మృతి జర్నలిస్ట్ లోకానికి తీరనిలోటు అని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బంధువులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## కృషియూత్ తరుపున శ్రీరామ నవమి శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి మార్చి 26

మునిపల్లి గ్రామం మరియు మండల ప్రజలకి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ యూవత అ రాముని చరిత్ర తెలుసుకొని రాబోయే తరాలకి స్ఫూర్తిగా ఎదుగాలని ఆశిస్తూ ఆలాగే కొతగా ఎన్నిక అయిన సర్పంచులు అ రామ రాజ్యం అందించి మునిపల్లి మండలం అన్ని రంగాల్లో ముందు ఉంచాలని ఆశిస్తూ అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు మీ కృషి యూత్ మునిపల్లి

## బాధిత కుటుంబానికి ఆర్థిక ఊరట

-ఎల్ఓసి అందజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.



రంగారెడ్డి, మార్చి 26(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

కొందుర్గు మండలం పాత ఆగిర్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగం కృష్ణ భార్య నాగమణి శస్త్ర చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వెంటనే స్పందించి సహాయం అందేలా చర్యలు చేపట్టారు. అంజయ్య యాదవ్ చొరవతో ఎమ్మెల్సీ వాణి దేవి సహకారాన్ని పొందుతూ రూ. 2,00,000 విలువైన ఎల్ఓసి మంజూరు చేయించగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాణయ్య, మాజీ సర్పంచ్ భీమయ్య, నాయకులు అబ్దుల్ కలాం, కుర్వ జంగయ్య, శేఖర్ గౌడ్, సత్యం, గొడుగు సత్యం, జంగం గోపాల్, ఆంజనేయులు, శ్రీశైలం, మహేందర్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు...

## పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి

-అంగన్వాడీ తల్లులతో ప్రత్యేక సమావేశంలో
సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్

రంగారెడ్డి,మార్చి 26(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):



పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని మహిళలకు సూచించారు సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్..రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లులతో కలసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,,,గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ పిల్లల తల్లులు ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఎల్లా వెల్లాల పిల్లల క్షేమం కోసం ముందుంటానని సర్పంచ్ శేఖర్ యాదవ్ అన్నారు.అనంతరం అంగన్వాడీ సభ్యులందరు కలిసి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ అంగన్వాడీ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,సెక్రెటరీ సత్యం,వార్డు సభ్యులు ఇట్టామోని వెంకటేష్,తిరుమని రవి గౌడ్,ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొనటం జరిగింది...

## మునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పిప్పడపల్లి నర్సింలు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి మార్చి 26



మునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పిప్పడపల్లి నర్సింలు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు అందరు సుఖసంతోషాలతో ఆరోగ్యం తో ఉండాలని అ రాముడిని కోరుకుంటూ మునిపల్లి బిఆర్ఎస్ పార్టీ తరుపున అందరికి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు శ్రీరామ నవమి చైత్ర మాస శుక్ల పక్ష నవమి నాడు శ్రీరాముని జన్మదినంగా జరుపుకునే ప్రధాన హిందూ పండుగ. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాముడు జన్మించాడని నమ్మకం. ఈ రోజున సీతారాముల కళ్యాణం, ప్రత్యేక పూజలు పానకం, వడపప్పు నివేదనలు, రామాయణ పారాయణలు చేస్తారు, ఇది ధర్మం మరియు ఆదర్శాల 2 శ్రీరామ నవమి విశేషాలుదజన్మ వృత్తాంతం: వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో శ్రీమహావిష్ణువు ఏడవ అవతారమైన రాముడు అయోధ్యలో జన్మించాడు సీతారాముల కళ్యాణం: భద్రాచలం వంటి రామాలయాల్లో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు ఆచారాలు: రాముడికి ఇష్టమైన పానకం వడపప్పు నివేదిస్తారు రామ నామ స్మరణ (108 సార్లు) రామాలయ దర్శనం ఉపవాసాలు చేస్తారు

## "రైతులకు ఆదాయం పెంచడమే లక్ష్యంగా చర్యలు



సదాశివనగర్, మార్చ్26(తెలంగాణ పత్రిక):

సహకార సంఘాలను బలోపేతం చేయాలనీ అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ టి. సురేష్ కుమార్ సీనియర్ ఇన్స్పెక్టర్ అన్నారు.గురువారం సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో మహాజన సభ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి నైమోద్దీన్ 01-10-2025 నుండి 26-03-2026 వరకు అర్ధవార్షిక కాలానికి సంబంధించిన జమా-ఖర్చు వివరాలను ప్రవేశపెట్టారు.రైతుల సమస్యలపై చర్చించి పలు ముఖ్య తీర్మానాలు చేశారు.యూరియాను మండలాల వారీగా కాకుండా సంఘం గ్రామ పరిధిలోనే సరఫరా చేయాలని,సభ్యుల రుణాలను ఒకేసారి రుణమాఫీ చేయాలని,వరి పంటతో పాటు ఆరుతడి పంటలపై అవగాహన కోసం రైతు వేదికలో సదస్సులు నిర్వహించాలని కోరుతూ తీర్మానాలు ఆమోదించారు.మొక్కజొన్న,జొన్నల కొనుగులు కేంద్రాలు ఏర్పటు చేయాలనీ కోరారు.సంఘ పరిధిలో నూతన ఎటిఎం ఏర్పాటు చేయాలని చెప్పారు.అనంతరం శెనగల కొనుగులు కేంద్రాన్ని ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ సంగ్యనాయక్,మాజీ విండో అధ్యక్షులు ప్రభాకర్ రావు,సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసి రాంచందర్ రావు,రైతులు పాల్గొన్నారు.

## టాక్లీలో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ పద్మావతి



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 26.

పోతంగల్ మండలంలోని టాక్లీ గ్రామంలో విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో రబీ 2025 26 సంవత్సరానికి శనగ కొనుగోలు కేంద్రాన్ని మగరే పద్మావతి సాయికిరణ్ ప్రారంభించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ మద్దతు ధర 5,వేల 875 రూపాయలు కింటాకు ప్రకటించడం జరిగిందన్నారు. రైతులు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో శనగలను విక్రయించాలని ఆమె రైతులకు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జీవన్ రావు జ్యోతి పాల్ గ్రామ యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి- చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ /మార్చ్/ 26 (తెలంగాణ పత్రిక):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీ ఎం ఆర్ ఎఫ్) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు చెక్కులు అందజేశారు.

దూలపల్లి వాసులు మేఘన దప్పు రూ .30,000/-

జీడిమెట్ల వాసులు వీరమళ్ళ శ్రీ రాములు రూ. 60,000/-

కుత్బుల్లాపూర్ వాసులు సావిత్రి మానెనూర్ రూ. 41,000/-

బహదూర్ పల్లి వాసులు ఆర్. సతీష్ రూ. 55,000/-

దూలపల్లి వాసులు తుడుము రాజ్ కుమార్ రూ.17,500/-

ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పండుగలను ప్రశాంతంగా జరుపుకుందాం







-ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు,ఐపీఎస్. పిలుపు.

రంగారెడ్డి,మార్చి 26(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు,ఐపీఎస్.ఆదేశాల మేరకు,రాబోయే శ్రీరామనవమి,హనుమాన్ జయంతి పండుగల సందర్భంగా,కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో శాంతి సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా గురువారం ఆమనగల్, మహేశ్వరం పోలీస్ స్టేషన్లలో, వానూలు వెంకటేశ్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి, శాంతి భద్రతలపై చర్చించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగలను అందరూ కలిసి మెలిసి, ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. శోభాయాత్రలు, ర్యాలీలు నిర్వహించాలంటే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. ఊరేగింపులు అనుమతి ఇచ్చిన మార్గాల్లోనే, చెప్పిన సమయానికి పూర్తి చేయాలన్నారు.

**సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, తప్పుడు వార్తలు నమ్మకండి, షేర్ చేయకండి.**

ర్యాలీ సమయంలో సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి. ప్రభుత్వ ఆస్తులను పాడు చేయకూడదు. రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలి. ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని కమిటీ సభ్యులందరూ హామీ ఇచ్చారన్నారు...

**మద్యం దుకాణాలను మూసివేయాలి.**

శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయాలని పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు గాను,27 మార్చి 2026 (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు కమిషనరేట్ పరిధిలోని అన్ని వైన్ షాపులు, కల్లు దుకాణాలు (టాడీ షాప్స్), బార్లు మరియు రెస్టారెంట్లలోని బార్లు మూసివేయాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి .అయితే స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ నిబంధన నుండి మినహాయింపు కల్పించబడింది. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు...

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చా నాయక్ దశదినకర్మ








-దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన పలు రాజకీయ పార్టీల ప్రముఖులు

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారం(తెలంగాణపత్రికప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో తార్య తండాకి చెందిన, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చా నాయక్ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, వారి దశదిన కార్యక్రమం లో పాల్గొన్న, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే.. బీజేపీ సీనియర్ నాయకుడు మార్తినేని ధర్మారావు, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు అమర్ సింగ్ తిలావత్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్, మహబూబాబాద్ ఎస్పీ శబరీష్, డిసిపి రాజమహేంద్ర నాయక్, మేజర్ గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్, జిల్లా, మండల, గ్రామాల పలు రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 26, ఖండ దీపం..

ప్రజల పక్షాన నిలిచిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా మారిందని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని ఆయన అన్నారు. "ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ విధానం. మైన సమయంలో సహాయం అందించడమే నిజమైన పాలన" అని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు సహాయం అందేలా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు 36 లక్షలు 96 మంది బాధితులకు ఈ చెక్కులు అందించామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యేలా తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ముందు ముందు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

